




ప్రజాజ్యోతి

ఖమ్మం

బుధవారం 13-3-2024 పేజీలు : 6


## వ్యవసాయం ఆధునిక పద్ధతులపై

# రైతులకు అవగాహన కల్పించాలి

### రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కూసుమంచి మార్చి12 ప్రజాజ్యోతి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు రైతు వేదికల నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ఏర్పాటు చేసి రైతు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై సంబంధిత శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కార్యక్రమం చేపడుతుంది. అందులో భాగంగా మంగళవారం పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సుచరిత పండ్ల పరిశోధన గురించి ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో మామిడిలో పిందెరాలడం అందుగల కారణాలు వీటి నివారణ చర్యలు గూర్చి అదేవిధంగా మామిడి సాగులో వివిధ రకాల చీడపీడల గూర్చి రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా మామిడి సాగులో రాష్ట్రవ్యాప్తంగా రైతులు అడిగిన సందేహాలకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. డాక్టర్ శ్రీనివాస్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ జగిత్యాల మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో అధిక ఉష్ణోగ్రత ప్రభావం వల్ల వివిధ పంటల్లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గూర్చి అదేవిధంగా వరి సాగులో వచ్చే రెండు నెలలపాటు తీసుకోవలసిన నీటి యాజమాన్య పద్ధతుల గూర్చి రైతులకు వివరించడం జరిగింది అదేవిధంగా వివిధ ఉష్ణోగ్రత ప్రభావం వల్ల వివిధ పంటల్లో జరిగే ఎటువంటి నష్ట ప్రభావాలను తగ్గించే విధంగా పలు సూచనలను చేస్తూ రైతుల సందేహాలను తీర్చడం జరిగింది సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ఆవశ్యకత గూర్చి డాక్టర్ ప్రగతి కుమారి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో సేంద్రీయ సాగు ఆవశ్యకత అదేవిధంగా సేంద్రియ సాగు పద్ధతిలో చేపట్టవలసిన వివిధ యాజమాన్య పద్ధతుల గూర్చి రైతులకు వివరించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం అని ఈ పద్ధతిని అందరు రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం రైతు వేదికలందు నిర్వహించబడుతుందని రైతులకు సూచించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ చిన్నారెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయ శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీడియోకాన్ఫరెన్స్ విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పద్ధతి విధానంలో...

మిగతా 6లో...

### రేపు, ఎల్లుండి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో

## మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం మార్చి 12 ప్రజాజ్యోతి:**



తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 13,14వ తేదీల్లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 13వ తేదీన పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, గట్టు సింగారం, చేగొమ్మ, చౌటపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ బంగ్లాలోని పురుషోత్తమాయగూడెంలో జరిగే గంగాభవాని దేవత విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో, నాయుడుపేట, ఇందిరమ్మ కాలనీల్లో జరిగే పార్టీ కార్యక్రమాల్లో, పల్లెగూడెం, కామంచికల్ గ్రామాల్లో జరిగే ఆర్ అండ్ బీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ఖమ్మం అర్బన్ బల్లెపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. 14వ

మిగతా 6లో...

## పార్లమెంట్ ఎన్నికలను సజావుగా జరపడానికి

# అధికారులు సిద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ఖమ్మం ప్రతినిధి మార్చి 12 ప్రజాజ్యోతి
రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రణాళిక తయారు చేసుకోవాలని, ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాలు, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ, మొదలగు అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల



కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణలో భాగంగా మరణించిన వ్యక్తుల, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్ కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు భారత ఎన్నికల కమిషన్ 85 సంవత్సరాల పైగా వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించిందని, దీనికోసం ప్రత్యేకంగా సంబంధిత ఓటర్లు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఇంటి వద్ద ఓటు హక్కు కల్పించేందుకు ఏర్పాట్ల ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసి పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాలను కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు. పోలింగ్ టర్న్ ఔట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్‌లో..

మిగతా 6లో...

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణుల ఇళ్లకు వెళ్లి ఆత్మీయ పలకరింపులు

**తిరుమలాయపాలెం, మార్చి 12, (ప్రజా జ్యోతి :**
తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాలను, కుటుంబాలను సందర్శించి కాంగ్రెస్, కార్యకర్తలు, నాయకులతో మమేకమై పలు శుభకార్యాలకు మంగళవారం ఆత్మీయంగా హాజరై యువతలో జోష్ నింపిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని, మంత్రి పొంగులేటి శీనన్న చొరవతో మరింత లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలో ముమ్మరంగా పర్యటించారు. తొలుత తిరుమలాయపాలెంలో కాంగ్రెస్ నాయకులు ఎల్లపల్లి గోపాలకృష్ణ నివాసానికి వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. యువజన కాంగ్రెస్ మండల నాయకులు తాటికొండ కిరణ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు.

ఆ తర్వాత పాతర్లపాడులో నేలమర్రి రామచంద్రు ఇంట నూతన వధూవరులను ఆశీర్వదించారు. జిల్లా నగేష్ గౌడ్ ఇంటికి వెళ్లి.. యోగక్షేమాలు తెలుసుకున్నారు. హస్నాబాద్ గ్రామంలో తిరుపతమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పైనంపల్లి, జూపెడ, కాకరవాయిలో సమావేశాలు.అనంతరం పైనంపల్లి లో కాంగ్రెస్ నేత గంద్ర గోపాలరావు నివాసంలో, జూపెడలో వనవాసం నరేందర్ రెడ్డి, కాకరవాయిలో గూడూరు ఉపేందర్ నివాసాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు



ముందు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసేలా పాలన సాగుతోందని తెలిపారు. మహిళలు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువతీ యువకులకు అర్హత మేరకు లబ్ధి జరిగేలా.. విజయవంతంగా అడుగులు వడుతున్నాయని అన్నారు. మన మంత్రి పొంగులేటి శీనన్న ఏ సమస్య వచ్చినా.. అందరికీ అండగా నిలుస్తారని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పిటిసి బెల్లం శ్రీను, కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్, తిరుమలాయపాలెం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దూదిమెట్ల వెంకట్ తాటికొండ కిరణ్ ఎల్ . శ్రీను, గుగ్గిళ్ళ అంబేద్కర్, పోలేపొంగు సంజీవులు, బత్తుల రవికుమార్, పోట్ల ప్రవీణ్, సైపుద్దీన్, ఊర వెంకటేశ్వర్లు, గుండెబోయిన ముత్తయ్య, ఉప్పునూతల నాగేశ్వరరావు పార్వతిని నాగులు నేలమర్రి ఏసు బాబు తురక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకులు రేపాకుల వీరస్వామి పార్థివ దేహానికి నివాళి



**తిరుమలాయపాలెం, మార్చి 12, (ప్రజాజ్యోతి :**
తాను నమ్మిన సిద్ధాంతం కోసం యుక్త వయసు నుండి వృద్ధాప్యం వరకు పార్టీపట్ల అంకితభవంతో పార్టీ విస్తరణ కొరకు ఎంతో కృషి చేసిన సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ రేపాకుల వీరస్వామి ఆకస్మికంగా మంగళవారం తన స్వగ్రామైన పిండిప్రోలు పంచాయతీ పరిధిలో పాపాయిగూడెం లో ఆయన నివాసంలో మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, పాపాయి గూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు రేపాకుల వీరస్వామి, పార్థివ దేహాన్ని సందర్శించి అరుణ పతాకాన్ని కప్పి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కొమ్ము శ్రీను మాట్లాడుతూ కామ్రేడ్ రేపాకుల వీరస్వామి తన పుట్టిన దగ్గరనుంచి చనిపోయేంతవరకు ఎత్తిన ఎర్రజెండా దించకుండా ఎర్రజెండా బాటలో పయనించారని పిండిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలో ఎర్రజెండా విస్తరణ కోసం కృషి చేశారని ఆయన మృతి తన కుటుంబానికి పార్టీకి తీరని లోటు అని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, దొండేటి ఆనందరావు, గోపూజ రవి, పప్పుల ప్రసాద్, పప్పుల ఉపేందర్, పిండిప్రోలు గ్రామ శాఖ కార్యదర్శి దొడ్డ లింగస్వామి, రామనబోయిన రవి, దొండేటి నిర్మల్ రావు, చల్లా వెంకటేశ్వర్లు, రేపాకుల భద్రయ్య, రేపాకుల వెంకన్న, కృష్ణ పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకానికి భారీ స్పందన



**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 12 ప్రజా జ్యోతి**
ఈరోజు ఖమ్మం స్థానిక 18వ డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ఆవరణలో కార్పొరేటర్ లక్ష్మి మనోహర్ ఆధ్వర్యంలో గృహజ్యోతి పథకానికి కృతజ్ఞతగా జీరో బిల్లులు వచ్చిన వారంతా కలిసి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్కకి మరియు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అదే విధంగా శ్రీ తుమ్మల నాగేశ్వరరావుకి పాలాభిషేకం చేశారు. తదనంతరం కార్యకర్తలు హర్షధ్వానాలతో జై జై రేవంత్ జై కాంగ్రెస్ అనే నినాదాలతో హోరెత్తించారు. నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వీట్లు పంచుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో తుపాకుల శ్రీను, చల్ల ప్రతిభ రెడ్డి, చిలుకూరి ఉపేందర్,కూరపాటి ఉదయ్,కూరపాటి మురళి,బెల్లం మనోహర్, కాలంగి దేవిడ్,బసవయ్య,కృష్ణ రెడ్డి,సంపుటం నరసింహారావు, సుంకరనేని శరత్, బయన లక్ష్మణ్,బంటు చరణ్, గంగుల కృష్ణ,బానోతు శ్రీను మరియు ముఖ్య నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**చింతకాని మార్చి 12 ప్రజాజ్యోతి**
రాబోయే 10వ తరగతి పరీక్షలను పురస్కరించుకుని ఖమ్మం సత్యసాయి సేవా సమితి పరిధిలోని పలు గ్రామాల్లోని తిమ్మినేనిపాలెం, నామవరం, చిన్న మండవ, నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, స్కేల్ మరియు పెన్ను మొదలగునవి పరీక్షలకు ఉపయోగపడే విధంగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పెద్దలు, హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సత్యసాయి ఖమ్మం సమితి కన్వీనర్ ఆలస్యం నరసింహారావు, మైలవరం లింగయ్య , సాయి సుధాకర్, గాంధీ రెడ్డి, జిల్లా బాధ్యులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఓణిల అలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన మడిపల్లి భాస్కర్ గౌడ్



**చింతకాని మార్చి 12 ప్రజాజ్యోతి** చింతకాని గ్రామానికి చెందిన గౌడ సంఘ నాయకులు కొంపెల్లి రాంబాబు గారి సోదరుడు కొంపెల్లి రాధాకృష్ణ –సరిత దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రసన్న ఓణిల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి లక్ష్మీ ప్రసన్న ను ఆశీర్వదించిన. జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, కొంపల్లి వెంకటి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఆశీర్వదించారు.

# ఘనంగా భోనాల పండుగ

**తిరుమలాయపాలెం, మార్చి12, (ప్రజాజ్యోతి :**



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో గ్రామ శాఖ అధ్వర్యంలో శ్రీ తిరుపతమ్మ గోపరాజు దేవస్థానంలో ఆ గ్రామస్తులు మంగళవారం బోనాల పండుగ నూ ఘనంగా నిర్వహించారు, డప్పుల దరువులతో కోలాట నృత్యాల మధ్య మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో శ్రీ తిరుపతమ్మ గోపరాజులకు భోనాలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతి యువకులు, పాల్గొన్నారు.

# కల్లూరులో ఫ్లాగ్ మార్చ్



కల్లూరు మార్చి 12 (ప్రజా జ్యోతి): కల్లూరు డివిజన్ పరిధిలో శాంతి భద్రతల దృష్ట్యా సీఐఎస్ఎఫ్ 90 మంది పోలీస్ బలగాలతో టీటీడీ కళ్యాణం మండపం నుండి ఎన్ఎస్పి క్రాస్ రోడ్డు వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు కల్లూరు ఎస్సై షాకీర్,పెనుబల్లి ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దృష్ట్యా గ్రామాలలో ఎవరు ఎటువంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడకుండా మండల ప్రజల ఆత్మస్థైర్యం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సిఐఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన, సమావేశాన్ని విజయవంతం చేయండి

**వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**



**కారేపల్లి,మార్చి 12, ప్రజాజ్యోతి :** వైరా ప్రాజెక్ట్ కు గోదావరి నది జలాల మళ్లింపు శంకుస్థాపన కార్యక్రమం, కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ఖమ్మం జిల్లా ఇంచార్జ్ రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకు అనుసంధాన ప్రారంభోత్సవ కార్యక్రమం, అనంతరం ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశం వైరా నియోజకవర్గ స్థాయిలో వైరా కోల్డ్ స్టోరేజ్ వద్ద జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు,రైతు కూలీలు,వ్యవసాయ కార్మికులు,కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## జిల్లాలో స్వీప్ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మార్చి 12 ప్రజా జ్యోతి**



జిల్లాలో స్వీప్ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్వీప్ కోర్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటుహక్కు అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటుహక్కు పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలని అన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, స్వచ్ఛతా ఆటోలు, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం చేయాలన్నారు. కళాశాలల్లో అడ్మిషన్లు పొందిన 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చూడాలన్నారు. హైస్కూలు, కళాశాలల్లో సంకల్ప పత్రాలు పంపిణీ చేయాలని, అట్టి పత్రాలపై తల్లిదండ్రుల సంతకాలు సేకరించాలని అన్నారు. హైస్కూలు, కళాశాలల్లో మాక్ పోల్ చేపట్టి, అవగాహన కల్పించాలన్నారు. క్విజ్ తదితర కాంపిటీషన్లు నిర్వహించాలని, ప్రతి ఉత్సవాల్లో ఓటు శీర్షికను చేర్చాలన్నారు. సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటుచేయాలన్నారు. సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని, ఇదివరకే డౌన్లోడ్ చేసుకున్న వారి మొబైళ్లలో సి-విజిల్ యాప్ ఉన్నది లేనిది పరిశీలించాలని అన్నారు. టీ షర్ట్స్, ఎల్ఇడి వాహనాలు, మెస్సేజ్ బ్లాకుల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. పట్టణాల్లో వాల్ పెయింట్స్ చేపట్టటాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్ఎస్ఎస్ లను ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. అర్హతగల ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేలా, ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చైతన్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ - దొండ పాటిని పార్టీలోకి ఆహ్వానించిన పువ్వాళ్ళ**

**ఖమ్మం మార్చి 12 ప్రజా జ్యోతి :** రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి లాంటి మతతత్వ అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. మాజీ బీఆర్ఎస్ నాయకులు దొండపాటి వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మంగళవారం ఆయనకు దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా రంజక పథకాలకు ఆకర్షితులులై కాంగ్రెస్ లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. తప్పుడు హామీలు ఇచ్చి పదేళ్లు అధికారనెక్కిన బిఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పారని ప్రజా సంక్షేమాన్ని కోరుకున్న నాయకులు నేడు పార్టీల్లో క్యూ కడుతున్నారని తెలియాజేశారు. రాష్ట్రంలో ఘోర పరాజయం పొందిన బీఆర్ఎస్ తన ఉనికి చాటుకోవడానికి బిజెపి తో కలిసి చీకటి ఒప్పందం చేసుకొని పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. మోడీ కూడా ఎన్నో హామీలు ప్రకటించారని బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన యూనివర్సిటీలు, పసుపు బోర్డు వంటి ఎన్నో హామీలు ఇచ్చారని పదేండ్లు గడుస్తున్న ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని అన్నారు. ఉన్న సంపదను బడా పారిశ్రామికవేత్తలకు దోచి పెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేశారని ఆరోపించారు. బిజెపి బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలను ప్రజలు పసిగట్టి కేంద్రంలో కూడా కాంగ్రెస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ పొట్లా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి హామీని నెరవేర్చి మళ్ళీ ఓట్లు అడగాలనే ఉద్దేశంతో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,




డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క ముందుకు పోతున్నారని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ల సారథ్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో, ఇతర స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరరావు, వడ్డే నారాయణరావు, ఏఐసిసి ఇంప్లిమెంటేషన్ కమిటి సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా, కిసాన్, మైనారిటీ అద్యక్షులు దొబ్బల సౌజన్య,మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చోటా బాబా, కార్పొరేటర్లు చావా నారాయణరావు గారు, కమర్తపు మురళి, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిశోర్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, మద్ది వీరారెడ్డి,గడ్డం వెంకటయ్య, ఏలూరి రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న మోడీ బిజెపి ప్రభుత్వం

**- ప్రజల దృష్టి మళ్ళించటానికే సిఏఏ చట్టం తెచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం**

**- సిఎఎ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దగ్ధం**





**ఖమ్మం మార్చి 12 ప్రజాజ్యోతి :** వివాదస్పద పౌరసత్వ సవరణ చట్టం సి.ఎ.ఎ. అమలుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలను నోటిఫై చేయడంపై సిపిఎం పార్టీ తీవ్ర అభ్యంతరం తెలియజేసింది. నేడు మంగళవారం ఖమ్మం నగరంలోని నిర్మల్ హృదయ్ స్కూల్ సెంటర్లో సి.ఎ.ఎ అమలుపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం జిల్లా కమిటి ఆధ్వర్యాన మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం అమలుకు పూనుకోవటం సిగ్గు చేటని విమర్శించారు. ఇది దేశంలో ప్రజల మధ్య మతపరమైన విభజనను తీసుకువచ్చే చట్టమని ఆయన అభివర్ణించారు.

ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాలతో తీవ్ర ఇబ్బందుల్లో పడిన బిజెపి, ఏ దారి కనపడని కారణంగా సమస్య నుండి ప్రజల దృష్టిని మళ్ళించడం కోసం సిఎఎ చట్ట నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. దేశంలో ఆకలి, నిరుద్యోగం, అధిక ధరలు, అభివృద్ధి, దళితులు, మైనార్టీలు, మహిళలపైన దాడులు, మణిపూర్ హింస వంటి అంశాలను పట్టించుకోకుండా కేవలం రాజకీయ దురుద్ధేశ్యంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. సీ.ఎ.ఎ. అమలు రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. అధికార బిజెపి ప్రతి అంశాన్ని హిందూ, ముస్లిం సమస్యగా ముందుకు తీసుకొచ్చి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 4 సంవత్సరాల క్రితమే ఆమోదించిన చట్టాన్ని ఇన్ని సంవత్సరాలు నోటిఫై చేయకుండా కేవలం ఎన్నికల నేపథ్యంలో నోటిఫై చేయడం ద్వారా మెజారిటీ హిందూ ఓటర్లను ప్రభావితం చేసి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు సిఎఎ ను ముందుకు తీసుకువచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో సి.ఏ.ఏ. కు నిరసనగా ఈరోజు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగిందన్నారు. కేరళలో సిపిఎం ఆధ్వర్యంలోని పినరయి విజయన్ ప్రభుత్వం ఈ చట్టాన్ని మతపరంగా ప్రజలను విభజించే చట్టంగా అభివర్ణించి, అక్కడ ఈ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి విజయన్ స్పష్టం చేశారని శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏ జబ్బార్, ఆర్ ప్రకాష్ ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి బోడ పట్ల సుదర్శన్, జిల్లా నాయకులు జిల్లా ఉపేందర్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, యం. గోపాల్, శివన్నారాయణ, సాగర్, గుమ్మడి బిక్షం, పడిగల నాగేశ్వరరావు, ఎం. గణపతి, యం. సైదులు, బిబి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

# పర్యటన విజయవంతం చేయండి

### మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి పిలుపు



**కూసుమంచి మార్చి12 ప్రజా జ్యోతి**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు, రేపు కూసుమంచి మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 13వ తేదీన పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, గట్టు సింగారం, చేగొమ్మ, చౌటపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ బంగ్లాలోని పురుషోత్తమాయగూడెంలో జరిగే గంగాభవాని దేవత విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో, నాయుడుపేట, ఇందిరమ్మ కాలనీల్లో జరిగే పార్టీ కార్యక్రమాల్లో, పల్లెగూడెం, కామంచికల్ గ్రామాల్లో జరిగే ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ఖమ్మం అర్బన్ బల్లెపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. 14వ తేదీన కూసుమంచి మండలం జీళ్లచెర్వులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# పరామర్శిస్తూ. ఓదారుస్తూ.

### - కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముమ్మర పర్యటన

### - కూసుమంచిలో హాఫీజ్ ఉద్దీన్ నివాసంలో రంజాన్ దీక్షా పరులతో ముచ్చట



**కూసుమంచి మార్చి12 ప్రజా జ్యోతి**
కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కూసుమంచి మండలం లో మంగళవారం ముమ్మరంగా పర్యటించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి ఇళ్లకు వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాయకన్ గూడెంలో కంచర్ల ఉప్పమ్మ, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి, బొబ్బా అచ్చమ్మ, బయ్య నాగలక్ష్మి, ఎస్కే యాకూబ్ బీ లను పరామర్శించారు. ఆ తర్వాత గట్టుసింగారం, జుజుల్ రావుపేట గ్రామాల్లో పలువురి ఇళ్లకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. సత్యనారాయణ రాజు, దాట్ల వెంకన్న, పడిశాల సక్కుబాయి, వెంకటి, నాగమ్మ, శ్రీరాముల నీలమ్మ ల ఆరోగ్య పరిస్థితిని అడిగారు. అనంతరం లింగారం తండా లో వడిత్యవెంకటరాం ను పరామర్శించారు. ఎవరూ అధైర్య పడోద్దని.. అండగా ఉంటామని అభయమిచ్చారు.

**రాజీవ్ గాంధీకి నివాళి.ముస్లింలతో మాటామంతీ**
కూసుమంచి లోని ప్రధాన రహదారి వెంట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు హాఫీజుద్దీన్ నివాసానికి వెళ్లారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా తొలి రోజా (ఉపవాసం) దీక్షను చేపట్టగా శుభాకాంక్షలు తెలిపారు. మసీద్ కమిటీ పెద్దలు, ముస్లింలతో ముచ్చటించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ఉపవాస మాసం గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, గట్టుసింగారం గ్రామ మాజీ సర్పంచ్ ఖాదర్ బాబు, ఈశ్వర్ మాదారం గ్రామ మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, ఎండి కలీం, నేలపట్ల రామారావు, లింగారెడ్డి, భీష్మ చారి, పెంద్ర అంజయ్య, పాల్గొన్నారు.

### ధరణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



**ఖమ్మం ప్రతినిధి మార్చి 12 ప్రజా జ్యోతి**
పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, తహశీల్దార్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 10273 దరఖాస్తులు ధరణిలో పెండింగులో ఉండగా, మొత్తం 4180 దరఖాస్తులు పరిష్కరించినట్లు, ఇందులో 2496 దరఖాస్తులు ఆమోదించగా, 1684 దరఖాస్తులు తిరస్కరణ కు గురయినట్లు తెలిపారు. మిగులు పెండింగు దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తుల పరిశీలనలో రికార్డులు ముఖ్యమని ఆయన తెలిపారు. ప్రతి దరఖాస్తుకు ఇసి వుండాలన్నారు. లింక్ డాక్యుమెంట్లు పరిశీలించాలన్నారు. తొలగింపు ఉత్తర్వులకు డాక్యుమెంట్లు, స్పీకింగ్ ఆర్డర్లు, వివరణలతో సమర్పించాలన్నారు. టీఎం-33 మాడ్యూల్ కు సంభందించి దరఖాస్తులు మొదటగా పరిష్కరించాలని, మాడ్యూళ్ల ప్రకారం దరఖాస్తుల పరిష్కారం సులువవుతుందని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, తహసీల్దార్లు, ధరణి ఓఎస్డీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జీరో బిల్లు కోసం ప్రజలు బారులు



**కారేపల్లి, మార్చి 12 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు అర్హులైన వారికి ఉచిత విద్యుత్ ఇస్తామని, జీరో బిల్లులు ఇస్తామని ఆ పథకం అమలు చేస్తున్నారు. సింగరేణి మండలంలోని పలు గ్రామాలలో పలువురికి జీరో బిల్లులు రాక పోవడంతో మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద జనం బారులు తీరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి, జీరో బిల్లు రానివారు వారి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ప్రజా పాలనలో దరఖాస్తు సమర్పించిన రసీదు ఇక్కడ ఆన్లైన్ చేస్తున్నామని, వారి ఫోన్ నెంబర్ కు వచ్చిన ఓటిపి నెంబర్ తో ఆన్లైన్ చేస్తున్నామని తెలిపారు. ఈ ఆన్లైన్ ప్రక్రియ వలన వచ్చే నెల నుండి అర్హులైన వారికి జీరో బిల్ వస్తుందని వారు పేర్కొన్నారు.

## ఘనంగా 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు

**కూసుమంచి మార్చి12 ప్రజా జ్యోతి**



కూసుమంచి మండల పరిధిలోని ఈశ్వరమాదారం హై స్కూల్ లో మంగళవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది.వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 10వ,తరగతిలో మంచి మార్కులతో పాస్ అవ్వాలని, మీ లక్ష్యసాధనకు ఒక ప్రణాళిక బద్ధంగా చదివి మంచి ప్రవర్తనతో మీ జీవితంలో అనేక విజయాలు సాధించాలని, మంచి ప్రయోజకునిగా ,సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తయారై మీ తల్లిదండ్రులకు మరియు మీకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి సలహాలు సూచనలు ఇవ్వటం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల సిబ్బంది యాదగిరి, శ్రీనివాసరావు, శరత్ కుమార్, శ్రీను,దేవేందర్,నర్సమ్మ మహేశ్వరి తదితరులు పాల్గొనడం పాల్గొన్నారు.

### జేవిఆర్ కళాశాల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

**కూసుమంచి మార్చి12 ప్రజాజ్యోతి**



స్థానిక కూసుమంచి మండలంలోని జే వి ఆర్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని మల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోపాటు జీల చెరువు. నేలపట్ల. ఈశ్వర మాదారం. జక్కేపల్లి.నాయక న్ గూడెం ప్రభుత్వ ప్రైవేటు మోతే మండలంలోని మామిళ్లగూడెం ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరికీ జేవిఆర్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రి లో పరీక్ష ప్యాడ్ స్కేల్ పెన్సిల్ పెన్ను చెక్మారా ఎరైజర్ మొదలైన వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం మాట్లాడుతూ త్వరలో కూసుమంచి .చేగొమ్మ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కూడా పరీక్ష సామాగ్రి అందజేస్తామని తెలియజేస్తూ గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న ఏకైక కళాశాల జేవిఆర్ కళాశాల అనీ , నిరుపేద విద్యార్థులకు అందుబాటులో మంచి విలువలతో కూడిన విద్యను అందిస్తున్న కళాశాల అని, పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా ఒక టైం టేబుల్ ప్రకారం చదువుకోవాలని,ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదివి ఉత్తీర్ణులు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మంగీలాల్ . కెమిస్ట్రీ సార్. గంగాధర్. వీరబాబు. సైదులు. పాల్గొన్నారు.

## జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**బోనకల్,మార్చి 12, ప్రజాజ్యోతి:**
మండల పరిధిలోని గోవిందాపురం గ్రామంలో మంగళవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఖమ్మం జిల్లా వైరా వారి ఆధ్వర్యంలో గోపాలమిత్ర పశు వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గేదలు ఆవులకు చూడు పరీక్షలు,కట్టని గేదెలకు ఉచిత మందుల పంపిణీ గేదే,ఆవు దూడలకు నట్టల మందులు తాగించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి అన్వేష్,నాగేంద్ర కుమార్, పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ మోతుకూరి వెంకటేశ్వర్లు,గ్రామ మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు,కావూరి జనార్ధన్ రావు,మోటమర్రి డిసిసిబి వైస్ ప్రెసిడెంట్ కావూరి శంకర్రావు,కావూరి అశోక్, కావూరి మధుసూదన్ రావు,వడ్డేబోయిన మంగమ్మ, కావూరి వెంకట్రావు, షేక్ రంజాన్ సాహెబ్,గ్రామ గోపాల మిత్రులు అశోక్, నాగేశ్వరావులు ఉన్నారు.ఏర్పాట్లు చేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది సురేష్ని ప్రత్యేకంగా మండలపశు వైద్యులు అభినందించారు.

## సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ను జయప్రదం చేయండి

**ఖమ్మం కల్చరల్ మార్చి 12 ప్రజా జ్యోతి**



ఖమ్మం నగరంలో మార్చి 14,15,16,17 తేదీల్లో సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ను జయప్రదం చేయాలని నిర్వాహకులు ధరావత్ రామ్మూర్తి, గూగులోత్ రాజు నాయక్, భూక్యా బాలాజీ, బానోత్ సురేష్ నాయక్ , అంగోటి వీరు నాయక్ , భూక్యా రమేష్, రాములతో పాటు బంజారా లాయర్లు గుగులోత్ వరుణ్ నాయక్, దారావత్ రామదాసు నాయక్, సేవాలాల్ సేన రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ తదితరులు పాల్గొని పిలుపునిచ్చారు . అలాగే స్టేడియంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు . నిర్వాహకులు తీసుకున్న నిర్ణయాన్ని నాయకులు అభినందిస్తూ మొదటి బహుమతి బండారు రామకృష్ణ (జనసేన జిల్లా నాయకులు), రెండవ బహుమతి డాక్టర్ గుగులోతు శ్యాం నాయక్ ఎండి చెస్ట్ డయాబెటిస్ (శ్రీ బాలాజీ మల్టీ సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్) , కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ లు స్పాన్సర్ చేయడానికి ముందుకు వచ్చారని నిర్వాహకులు తెలిపారు

## గాయపడిన వ్యక్తి మృతి

**కారేపల్లి,మార్చి 12, ప్రజాజ్యోతి :**



గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలంపల్లి గ్రామానికి చెందిన తేజావత్ రవికుమార్ సోమవారం సాయంత్రం తన ఇద్దరు కుమారులైన తేజావత్ మోక్షిత్,తేజావత్ భార్గవ్ లను ఖమ్మంలోని సెంచరీ హై స్కూల్లో దింపి, తిరుగు ప్రయాణమయ్యారు.రాత్రి సుమారు 7:30 సమయంలో హోలియా తండ గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన గల ప్రహరీ గోడను బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ కు తీసుకెల్లారు.చికిత్స పొందుతూ సమయంలో మృతి చెందగా రవికుమార్ భార్య తేజావత్ జ్యోతి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజారామ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్యాణి సకల కళా వేదిక లో జాతీయస్థాయి కీర్తి రత్న పురస్కార పత్రం, మధుర గాన కళారత్న బిరుదును పొందిన ప్రముఖ గాయకుడు వి.వి.రెడ్డి

**ఖమ్మం కల్చరల్ మార్చి 12 ప్రజాజ్యోతి:**
కరీంనగర్ లో జరిగిన ఆర్యాణి సకల కళా వేదిక శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ జై భారత్ 2024 అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ గాయకులు వీవీ రెడ్డి కి ఆర్యాణి సకల కళా వేదిక సంస్థ సభ్యులు స్వర్ణ కంకణం చేతికి తొడిగారు . అలాగే 2024 సంవత్సరానికి గాను జై భారత్ అవార్డుతో పాటు కీర్తి రత్న పురస్కారాన్ని అందజేసి “”మధుర గాన రత్న” బిరుదును ప్రదానం చేశారు . ఈ సందర్భంగా పలువురు కరీంనగర్ కళారంగ ప్రముఖుల వి.వి.రెడ్డి ని ఘనంగా సత్కరించి కళాభినందనలను తెలియజేశారు . కళా సేవకు మరియు ప్రతిభకు ప్రోత్సాహం అందజేయడంలో భాగంగా గాన కళా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి అందించిన 2024 జై భారత్ అవార్డు తో గౌరవం దక్కిందని అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమేశ్వర సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దూడపాక శ్రీధర్




, సంస్థ ప్రధాన సహాయ కార్యదర్శి శ్రీమతి మణీ రాయల్ , ప్రముఖ కవి పోర్ల వేణుగోపాలరావు , పర్యావరణవేత్త పి.రవిబాబు మరియు కళా రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**కారేపల్లి, మార్చి12, ప్రజాజ్యోతి**
నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని అందులో మహిళలు తప్పనిసరిగా ఈ విషయం పైన అవగాహనతో పాటు నైపుణ్యం సైతం కలిగి ఉండాలని కారేపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ గౌరవ శుక్ల, డిప్యూటీ మేనేజర్ ప్రభాకర్ అన్నారు. మహిళా సాధికారత లో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన కారేపల్లిలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై కారేపల్లి బ్యాంకు సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పాలక




ప్రభుత్వాలు మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రుణాలు అందజేసి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ పథకాలను మహిళలందరూ ఇప్పటికే వినియోగించుకుంటున్నారని, ఈ వినియోగం మరింత ఉన్నత స్థాయికి చేరి మహిళ సాధికారత మరింత పటిష్టంగా ఉండాలన్నారు. యువత ఉపాధి రంగాలపైన దృష్టి సారించినప్పుడే దేశ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాధికార సంఘం అధ్యక్షులు, ప్రిన్సిపాల్ ఎండి అక్తర్, సభ్యులు కె అర్చన, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు రాంప్రసాద్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలలు సాకారం

**కాంగ్రెస్ నేత నాగండ్ల జగన్**



**కారేపల్లి, మార్చి 12, ప్రజాజ్యోతి :**
ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కలలు సాకారం అవుతున్నాయని కాంగ్రెస్ నేత నాగండ్ల జగన్ అన్నారు. సింగరేణి మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన వారు , రేషన్ కార్డు ఉన్నవారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం మొదటగా భద్రాచలంలో ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక ఏడాదిలో 4,16,500 ఇల్లు లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ తెచ్చిన 6 గ్యారంటీలను ప్రజలకు చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తారని అన్నారు. త్వరలోనే ప్రభుత్వ మార్గదర్శకాలు, లబ్దిదారుల ఎంపిక,ప్రతి నియోజకవర్గంలో 3500 గృహాలు మంజూరు చేస్తారని అన్నారు.

## ఘనంగా మహిళా అభివృద్ధి శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, మార్చి 12 ప్రజాజ్యోతి**
మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ట్రైనీ ఐపీఎస్ మౌనిక, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, జిల్లా బాలల పరిరక్షణ సమితి అధ్యక్షురాలు భారతీయ రాణి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్స్, సఖీ కేంద్రం సిబ్బంది, ఉమెన్ ఎంపవర్మెంట్ హబ్ సిబ్బంది, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. కేజీబీవీ విద్యార్థులు, ఎస్సీ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో 40 మంది ఉత్తమ మహిళా ఉద్యోగులకు సత్కారం చేయడం జరిగింది.డ్రాయింగ్, రంగోలి, ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్ లో ఫస్ట్ వచ్చిన కేజీబీవీ, ఎస్సీ వెల్ఫేర్, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల విద్యార్థులకు, బాలాసదన్ పిల్లలకు మెరిట్ సర్టిఫికెట్స్ మెమొంటోలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర మేయర్ మాట్లాడుతూ, మహిళలకు ఉన్నటువంటి చట్టాలు, హక్కులు గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆశించి శుభాకాంక్షలు తెలియజేశారు.ట్రైనీ ఐపీఎస్ మౌనిక మాట్లాడుతూ, ఆడపిల్లలపై ఎలాంటి వివక్ష చూపించవద్దని, ఇంట్లో పిల్లల ప్రవర్తన పట్ల తల్లితండ్రులు అవగాహన కలిగి, పూర్తి జాగ్రత్తగా ఆడ పిల్లలను గమనిస్తూ వాళ్లను సక్రమమైన మార్గంలో పయనించేటట్టు చూడాలని తెలియజేశారు.

# నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన విజయవంతం చేయండి

### కూసుమంచి మండలం మాజీ ఎంపీపీ జూకురి గోపాలరావు



**కూసుమంచి మార్చి12 ప్రజా జ్యోతి**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు, రేపు కూసుమంచి మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఒక ప్రకటనలో కూసుమంచి మండల మాజీ ఎంపీపీ జూకిరి గోపాలరావు తెలిపారు. 13వ తేదీన పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, గట్టు సింగారం, చేగొమ్మ, చౌటపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ బంగ్లాలోని పురుషోత్తమాయగూడెంలో జరిగే గంగాభవాని దేవత విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో, నాయుడుపేట, ఇందిరమ్మ కాలనీల్లో జరిగే పార్టీ కార్యక్రమాల్లో, పల్లెగూడెం, కామంచికల్ గ్రామాల్లో జరిగే ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ఖమ్మం అర్బన్ బల్లెపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. 14వ తేదీన కూసుమంచి మండలం జీళ్లచెర్వులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలనిఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే అధికారం చల్లాకు లేదు

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి12, ప్రజా జ్యోతి.** కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీను అధ్యర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాజీ ఎమ్మెల్యే చల్లా పై తీవ్రంగా ధ్వజమెత్తారు. పరకాలలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి నీ స్వార్థ ప్రయోజనాల కోసమే పనిచేశావని, పరకాలను అభివృద్ధి కాకుండా చేసిన వ్యక్తిగా నీవు చిరస్థాయిగా గుర్తుంటావని విమర్శించారు. మీ అన్యాయాలను అక్రమాలను భరించలేక పరకాల నియోజకవర్గం ప్రజలు నిన్ను బొంద పెట్టారని అన్నారు. పరకాలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఒక ఉన్నతమైన వ్యక్తి పరకాల ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాష్ రెడ్డి వచ్చారని ఆయన సామాన్య ప్రజల అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటారని అన్నారు. నర్సంపేటను ఎంత అభివృద్ధి చేశారో అంతకు మించి పరకాలను అభివృద్ధి చేస్తారని అన్నారు. ఇలాంటి వ్యక్తిని విమర్శించే స్థాయి పరకాల ఎమ్మెల్యే చల్లాకు లేదని, కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్ జయమ్మ, మాజీ ఎంపీపీ వంటేరు రామ్మూర్తి, రాజేశ్వరరావు, పరకాల పట్టణ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### వృత్తులు, హస్త కళాకారులకు అవగాహన - జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి12, ప్రజా జ్యోతి.:** అర్హులైన ప్రతి ఒక్కరూ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధిని సాధించాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పీఎం విశ్వకర్మ యోజన పథకం పై వివిధ చేతి వృత్తులు, హస్త కళాకారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ వివిధ చేతి వృత్తిదారులకు, హస్త కళాకారులు ఆర్థికంగా ఎదగడానికి విశ్వకర్మ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకొని విశ్వకర్మ పథకంతో ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం. హరి ప్రసాద్ మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ యోజన పథకంతో 18 రకాల చేతివృత్తులు, హస్త కళాకారులు అనగా వడ్రంగి, స్వర్ణకార, కమ్మరి, కుమ్మరి, మేదర, రజక, నాయి బ్రాహ్మణ, పూలమాలలు తయారు చేసేవారు, తాపీ మేస్త్రీలు మొదలైన వారు ప్రయోజనం పొందవచ్చన్నారు. విశ్వకర్మ యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయల రుణ సహాయాన్ని పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా చేతివృత్తిదారులు, హస్త కళాకారులు పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా ఎలా ప్రయోజనం పొందవచ్చుననే అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ అధికారి శివరాం ప్రసాద్, ఎల్డీఎం శ్రీనివాస్, మెప్మా పీడీ భద్రు నాయక్, బీసీ వెల్ఫేర్ డీడీ రామ్ రెడ్డి, డీసీవో నాగేశ్వర్ రావు, వివిధ చేతివృత్తిదారుల సంఘాల నాయకులు, చేతివృత్తిదారులు, హస్తకళాకారులు పాల్గొన్నారు.

### రేపు, ఎల్లుండి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో

(మొదటిపేజీ తరువాయి)

తేదీన... కూసుమంచి మండలం జీళ్లచెర్వులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# వ్యవసాయం ...

(మొదటిపేజీ తరువాయి)

రైతులు నేరుగా వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రధాన శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఇట్లాంటి అవకాశాలను సద్వినియోగపరచు కోవాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ గోపి ఐఏఎస్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మాట్లాడుతూ రాబోవు సీజన్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో రైతులకు సంబంధించిన వివిధ సమస్యలను వివిధ పంటల సాగులో మెలుకులకు సంబంధించిన వివిధ అంశాల గూర్చి ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు చర్చించబడుతుందని కావున రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని,రైతాంగానికి ఉపయోగపడే విధంగా వివిధ విభాగాలకు చెందిన శాస్త్రవేత్తల ద్వారా ప్రముఖుల ద్వారా రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తామని కావున రైతులు ఎక్కువ సంఖ్యలో ఆయా క్లస్టర్ పరిధిలో గల వీడియో కాన్ఫరెన్స్ కలిగిన రైతు వేదికల నందు అధిక సంఖ్యలో పాల్గొనాలని రైతులను కోరారు. అనంతరం మంకెన రామకృష్ణ , రెలా వెంకట్ రెడ్డి మరియు ఐల రామ్మూర్తి మొదలగు రైతులు వారి సందేహాలను శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర ,నాలుగు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, నాలుగు మండలాల పరిధిలో వివిధ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల ఉద్యానవన శాఖ అధికారి అపర్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలను సజావుగా

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటి కప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలలో ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జెడ్పి సిఇఒ వినోద్, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, ఎస్సీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, మీనన్, రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చల్లో హైదరాబాద్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి12, ప్రజా జ్యోతి.:** బిజెపి కేంద్ర హోం శాఖ మంత్రి వర్యులు అమిత్ షా హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరగబోయే బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో పాల్గొనే సమావేశానికి జెండా ఊపి ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి. బిజెపి బూత్ స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ నాయకులు డాక్టర్ పగడాల కకాళీ ప్రసాద్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.